తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 284 | గురువారం | 13 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in

## తెలంగాణ ప్రజల కలల సాకారానికే బడ్జెట్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతున్నామన్నారు. ప్రజలే కేంద్రం పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారని, జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా..

■ మిగతా 4లో..



- ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 18వ రోజు రెస్క్యూ టీం గాలింపు చర్యలు
- కేరళ నుంచి రప్పించిన నీలో నైస్ జాతి డాగ్స్ సహకారంతో ఒకరి మృతదేహాన్ని గుర్తింపు..
- 4 నుంచి 9 మీటర్ల మేర మట్టిదిబ్బలు పేరుకుపోయాయి.
- గురుప్రీత్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా

# ఆపరేషన్ రోబో పైనే.. ఆశలు..!

**హైదరాబాద్, మహబూబ్ నగర్, తెలంగాణ ముచ్చట్లు :**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 18వ రోజు రెస్క్యూ టీం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇప్పటికే కేరళ నుంచి రప్పించిన నీలో నైస్ జాతి డాగ్స్ సహకారంతో ఒకరి మృతదేహాన్ని గుర్తించగా.. 157 మంది సభ్యులు, సాంకేతిక నిపుణులు, రెండు డాగ్స్ టెన్నల్‌లో వెళ్లి గాలింపు చర్యలు చేపట్టారు. లోకో ట్రైన్ ట్రాక్ పునరుద్ధరణ కావడంతో సహాయక చర్యలు మరింత వేగవంతం అయ్యాయి. 13.20 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్ వెళ్లగలుగుతోంది. సహాయక చర్యలు స్పీడప్ చేయడానికి ఇవాళ రోబోలను కూడా రంగంలోకి దించనున్నారు. దీంతో మృతదేహాలను గుర్తించడం ఈజీ అవుతుందని అధికారులు భావిస్తున్నారు. సిస్మాలజి, జియాలజీ బృందాలతో అన్వేషణ జరుగుతోంది. మొత్తం 150 మంది కార్మికులు నాలుగు బృందాలు షిఫ్టుల వైజ్‌గా పని చేస్తున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్ గుర్‌ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైంది. అదే ప్రదేశంలో మరికొందరి ఆచూకీ దొరకవచ్చని అధికారులు భావిస్తున్నారు. అందుకే అక్కడే తవ్వకాలు జరుపుతున్నారు. టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఇప్పుడా ప్రాంతమంతా రాళ్లు, మట్టి, టీబీఎం శకలాలతో నిండిపోయింది. అక్కడే దాదాపు 17 రోజులుగా 12 రకాల ఏజెన్సీలు, నిపుణులు సహాయక చర్యలు చేపడుతున్నారు. టన్నెల్‌లో 13.85 కిలోమీటర్ల దగ్గర ప్రమాదం జరిగింది. దీంతో.. 11వ కిలో మీటర్ వరకు నీరు, బురద పేరుకుపోయాయి. దీంతో 11వ కిలో మీటర్ వరకు మాత్రమే లోకో ట్రైన్ వెళ్లేది. అయితే.. పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి ప్రస్తుతం 13.20 కిలో మీటర్ల వరకు వెళ్లేలా లైన్ క్లియర్ చేశారు. ఇప్పుడు 13.20 కిలోమీటర్ల నుంచి 13.85 కిలోమీటర్ల మధ్య ముమ్మరంగా పనులు చేస్తున్నారు. 4 నుంచి 9 మీటర్ల మేర మట్టిదిబ్బలు పేరుకుపోయాయి. సొరంగంలో నిమిషానికి 5 వేల లీటర్ల నీటి ఊట వస్తోంది. ఆ నీటిని తోడటానికి ప్రతి రెండున్నర కిలోమీటర్లకు ఒక పంపింగ్ యూనిట్ ఏర్పాటు చేశారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి టన్నెల్ దగ్గర అధికారంతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. డిజాస్టర్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , టన్నెల్ ఆఫీసులో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే, కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్, సహాయక చర్యల్లో పాల్గొంటున్న విభాగాల అధికారులు హాజరయ్యారు. కాగా కొద్ది రోజుల క్రితం పంజాబ్‌కు చెందిన గురు ప్రీత్ సింగ్ మృతదేహం లభ్యంమైంది. మరో రెండు చోట్ల తొమ్మిది మీటర్లకు పైగాన్న తవ్వకాలు చేస్తున్నారచు. నాలుగు షిఫ్టులుగా 150 మంది రక్షణ దళాలతో రెస్క్యూ ఆపరేషన్ చేస్తున్నారు. రేపటిలోగా మరొక మృతదేహం గుర్తించే అవకాశం. ఉంది. టన్నెల్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి దగ్గరికి వెళ్లనున్నారు. ఎన్జీఆర్ఐ, జియాలజీ, రోబోటిక్ బృందం సభ్యులు పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ఎస్ఎల్బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో మరణించిన పంజాబ్ కు చెందిన టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్



మరణం పట్ల పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సంతాపం తెలిపారు. ప్రమాదంలో గురుప్రీత్ మరణించడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గురుప్రీత్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని చెప్పారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తారని తెలిపారు. మిగతా కార్మికుల ఆనవాళ్ల కోసం సహాయక చర్యలుకొనసాగుతున్నాయని వెల్లడించారు.

## అసెంబ్లీ సెక్రటరీపై మంత్రి సీరియస్



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల కవరేజీకి వచ్చిన పలువురు జర్నలిస్టుల అసెంబ్లీ పాస్ లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వారి దగ్గర పాత పాస్‌లే ఉండటం ఆయన గమనించారు. దీంతో ఈ విషయంపై అసెంబ్లీ సెక్రటరీ మీద పొన్నం ప్రభాకర్ అసహనం వ్యక్తం చేశారు. ఇంకా పాత కార్డులనే కొనసాగించ డమేంటని ప్రశ్నించారు. కొత్త పాస్‌లు ఇంకెప్పుడు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. సంక్షేమం, సామాజిక న్యాయానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి, ప్రగతి వైపు అడుగులు పడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులకు రూ.25వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. వరి రైతులకు పంట బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇది తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. అయితే గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రసంగంలో అన్ని అబద్ధాలు ఉన్నాయని ఆరోపిం చారు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది.



## గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
గవర్నర్ ప్రసంగం విజనరీ డాక్యుమెంట్‌గా ఉంటుందని ఆశించామని.. ప్రసంగమంతా పూర్తి డొల్ల అని అసెంబ్లీలో బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గవర్నర్ ప్రసంగంలో వాస్తవాలు లేవని, ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. చేయని పనులు చేసినట్లుగా గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరిగిందనేది అవాస్తవం అన్నారు. ఏవీ ఇవ్వకున్నా.. అన్ని ఇస్తున్నట్లు గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్నారన్నారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 విద్యార్థినులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. అబద్ధాల పునాదుల మీద ప్రసంగం ఉందని.. నిరుద్యోగ సాధికారిత అని మోసపూరిత మాటలు గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారని విమర్శించారు. బీఏసీలో సమస్యలపై చర్చకు ఎక్కువ రోజులు చర్చించేందుకు అసెంబ్లీ నడవాలని కోరామన్నారు. కేవలం ఐదురోజుల్లో ప్రజా సమస్యలపై, బిల్లులపై చర్చ ఎలా జరుగుతుందని ప్రశ్నించారు.

## రైతులను ఆదుకోండి

**యాదాద్రి, తెలంగాణ ముచ్చట్లు :**
యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చెరువులు, బోరు బావులు నమ్ముకుని సాగు చేసిన వరి పంట పొలాలు పుట్ట దశలోనే ఎండిపోతున్నాయి. చెరువుల్లో మీరు ఇంకి పోవడం, భూగర్భ జలాలు అంతకంతకు కిందకి పడిపోవడంతో.. బోర్ల ద్వారా సరిపడ మీరు పొలాలకు అందడం లేదు. దీంతో వాటి మీదనే ఆధారపడి సాగు చేసిన వరి పంట పొలాలు ఎండిపోతున్నాయి. ఒక్కో ఎకరాకు విత్తనాలు, ట్రాక్టర్ దున్నకం, వరి నాట్లు, పురుగు మందులు, యూరియా, డిఏపి ఎరువులు, కలుపు కూలీల ఖర్చులు మొత్తం దాదాపు 30 వేల రూపాయలపైగా ఖర్చు పెట్టామని.. ఇప్పుడు ఆవులు గేదెలకు వేపాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి బాధిత రైతులకు అండగా నిలవాలని వేడుకుంటున్నారు.

## పదవిని కాపాడుకోవటానికి ఢిల్లీకి మూటలు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అసెంబ్లీలో ప్రసంగించారు. అయితే అసెంబ్లీలో గవర్నర్ ప్రసం గంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం మాదిరిగా గవర్నర్ ప్రసంగముందని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేటీఆర్ మాట్లాడారు. గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం మాదిరిగా గవర్నర్ ప్రసంగముందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ గవర్నర్‌ను కూడా అవమానించింది, మోసం చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ, రైతు భరోసాపై గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని అన్నారు. తెలంగాణలోని ఒక్క గ్రామంలో కూడా వందశాతం రుణమాఫీ కాలేదని ధ్వజమెత్తారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌తో చర్చకు రెడీ అని కేటీఆర్ సవాల్ విసిరారు. తేదీ, సమయం, ఊరు.. చెబితే చర్చకు వస్తానని కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్ చేశారు. గవర్నర్ ప్రసంగం ద్వారా కాంగ్రెస్ సర్కార్ నీచత్వాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. బీసీల తరపున మాట్లాడిన సొంత ఎమ్మెల్సీని కాంగ్రెస్ సస్పెండ్ చేసిందన్నారు. కులగణనతో బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. సచివాలయంలో పెట్టిన కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతామని చెప్పారు. కేసీఆర్‌పై కోపంతో రైతులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి చేతకానితనంతో.. పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ అన్నారు. రేవంత్



రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరేగా ఉన్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డికి 20శాతం కమీషన్లు ఇవ్వకుంటే బిల్లులు పాస్ అవ్వవని ఆరోపించారు. బిల్లుల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఛాంబర్ ముందు బైఠాయించటం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. 30శాతం కమీషన్ ఇస్తేనే మంత్రులు పనిచేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని అన్నారు. పదవిని కాపాడుకోవటానికి ఢిల్లీకి మూటలు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారని విమర్శించారు. దావోస్ పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తన సోదరుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.



## రాష్ట్ర బడ్జెట్లో ఓయూకు రూ. 1000 కోట్లు కేటాయించాలి..

**ఉస్మానియా యూనివర్సిటీ, తెలంగాణ ముచ్చట్లు :**
ఉస్మానియా యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 1000 కోట్ల నిధులను కేటాయించాలని జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఓయూ విద్యార్థులకు సీఎం ఫెలోషిప్ పథకం ప్రకటించాలని కోరారు. ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతితో పాటు, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేయాలని అన్నారు. బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యా..

■ మిగతా 4లో..

# సురక్షిత మంచినీరు ఎండమావేనా..



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది.ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మి యం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కు వగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లా ల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందిఅధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచి నీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశ జనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచి నీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

# వెయిట్ లాస్.. పాయె... ప్రాణం పోయె

**తిరువనంతపురం, తెలంగాణ ముచ్చట్లు :**

బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేరళకు చెందిన 18 ఏళ్ల యువతి వాటర్ డైట్ ఫాలో అయిందట. అయితే సరైన అవగాహన లేకుండా చేసిన ఈ డైట్ ఆమె ప్రాణాలనే హరించింది. ఆమె చేసిన అతిపెద్ద బ్లండర్ మిస్టేక్స్ వల్లనే ఆమె చనిపోయిందని డాక్టర్లు చెప్తున్నారు. ఆ యువతి చేసిన తప్పులు ఏంటి? డైట్ చేస్తూ బరువు తగ్గాలనుకున్న వారు చేయకూడని తప్పులు ఏంటో? బరువు తగ్గడానికి డైట్ని ఫాలో అయ్యేవారు చేయాల్సిన పనులు ఏంటో ఇప్పుడు చూసేద్దాం. సోషల్ మీడియాలో ఓ డైట్ని చూసి ఓ యువతి దానిని ఫాలో అవ్వాలనుకుంది. ఆ డైట్ గురించిన పూర్తి వివరాలు తెలుసుకోకుండా.. వాటర్ డైట్ని ప్రారంభించింది. ఆరు నెలల నుంచి కేవలం నీటిని తీసుకుని.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో చనిపోయింది. షాకింగ్ విషయం ఏంటంటే ఆమె భారీ బరువు ఉంది.. అందుకే ఇలా చేసిందనుకోవడానికి కూడా లేదు. ఆమె కేవలం 24 కేజీలు మాత్రమే ఉందట. అయినా సరే బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఆమె చేసిన ఈ పని అందరినీ షాక్కి గురి చేసింది. బరువు తగ్గాలనే ఉద్దేశంతో కేవలం నీటిని తీసుకోవడం ప్రారంభించి.. పూర్తిగా శరీరానికి కావాల్సిన పోషకాలు ఇవ్వడం మానేసిందట. అలాగే ఎక్కువసేపు వ్యాయామం చేయాలనే చూసేదట. దీనివల్ల ఆమె వీక్ అవుతున్నా సరే.. వైద్యుల దగ్గరకు వెళ్లకపోగా.. ఆ డైట్ ఫాలో అవ్వడం మాత్రం ఆపలేదట. దీంతో చనిపోవడానికి 12 రోజుల ముందు ఐసీయూలో చేరాల్సిన పరిస్థితి వచ్చింది. వెంటిలేటర్పై ఉంచినా ట్రీట్మెంట్కి ఆమె శరీరం సహకరించక కన్నుమూసింది. బరువు తగ్గడానికి డైట్ ఫాలో అవ్వాలనుకోవడం మంచి విషయమే. కానీ ఇక్కడ తెలియకుండా చాలామంది చేసే అతి పెద్ద మిస్టేక్ ఏంటి అంటే.. శరీరానికి కావాల్సిన పోషకాలు అందిస్తూ.. ఫుడ్ని కంట్రోల్ చేయడమే డైట్. కానీ దీనిని పక్కన పెట్టి.. శరీరానికి ఏమి కావాలో వాటిని అందించకుండా.. తీసుకునే ఆహారాన్ని కూడా పూర్తిగా కట్ చేస్తారు కొందరు. ఇదే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని చెప్తున్నారు నిపుణులు. వీటిని ఫాలో అవ్వడం వల్ల బరువు తగ్గుతున్నాము అనుకుంటారు కానీ.. దానికన్నా ఎక్కువగా వీక్గా మారిపోతారని హెచ్చరిస్తున్నారు.సోషల్ మీడియాలో మీరు ఏ డైట్ గురించి తెలుసుకున్నా.. దానిని ఫాలో అవ్వాలనుకున్నా.. దాని గురించిన పూర్తి విషయాలు కచ్చితంగా తెలుసుకోవాలి. అలాగే మీ శరీరానికి ఆ డైట్ వర్క్ అవుట్ అవుతుందో లేదో నిపుణుల సలహాలు తీసుకోవాలి. లేదంటే మీరే వైద్యుల సహాయం తీసుకుని.. వారు ఇచ్చే డైట్ ప్లానింగ్ని ఫాలో అయితే ఆరోగ్యంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకానీ.. సోషల్ మీడియాలో ఎవరో చెప్పారు కదా అని వాటిని గుడ్డిగా ఫాలో అయితే మాత్రం ప్రాణాల మీదకి తెచ్చుకుంటారు. శరీరానికి కావాల్సిన పోషకాలను డైట్లో అందించాలి. మీరు చేసే డైట్లో అది కుదరక పోతే.. నిపుణుల సలహాలతో ఆ పోషకాలను సప్లిమెంట్స్ రూపంలో అయినా తీసుకోవాలి. డైట్లో ఏ ఫుడ్ని ఎక్కువగా తీసుకోవాలో.. ఏ ఫుడ్కి దూరంగా ఉండాలో తెలుసుకోవాలి. వాటి ప్రకారం సమతుల్యమైన డైట్ని తీసుకోవాలి. ఫుడ్ తీసుకోవడం మానేయడం డైట్ కాదు. శరీరానికి అవసరమైన ఫుడ్ని తగినంత మోతాదులో అందిచడమే నిజమైన డైట్.బరువు తగ్గడానికి డైట్ మేజర్ పాత్ర పోషించినా.. మీ లైఫ్ స్టైల్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మీ నిద్ర, మీరు చేసే పనులు, మీ జాబ్, స్ట్రెస్.. ఇలా ఎన్నో కారణాలు బరువు పెరిగేలా చేస్తాయి. కాబట్టి.. వాటన్నింటిపై కూడా ఫోకస్ చేయాలి. వ్యాయామం, మెడిటేషన్ కూడా మీ డైలీ రొటీన్లో భాగంగా ఉండాలి. శరీరానికి తగినంత నిద్ర కూడా అందించాల్సి ఉంటుందని మరిచిపోకూడదు. అప్పుడే మీరు హెల్తీగా బరువు తగ్గగలుగుతారు. ఏ డైట్ ఫాలో అవ్వాలనుకున్నా.. డైటీషియన్లు, నిపుణులు, వైద్యుల సహాయం కచ్చితంగా తీసుకోవాలని మరచిపోకండి. గుర్తించుకోవాల్సిన మరో విషయం ఏంటంటే.. అందరీ శరీరతత్వం ఒకేలా ఉండదు. కాబట్టి ఎవరికైనా ఓ డైట్ వర్క్ అయితే దానిని మీరు గుడ్డిగా ఫాలో అవ్వకండి. అలాగే వైద్యులు సూచించినా లేదా మీరు ఫాలో అయ్యే డైట్ కూడా మీకు రిజల్ట్స్ లేట్గా ఇవ్వొచ్చు. కాబట్టి కంగారు పడొద్దు. ఆలస్యంగా ఫలితాలు వచ్చినా.. మంచి ఫలితాలు వస్తాయి. ఎక్కడ మిస్టేక్స్ చేస్తున్నారో తెలుసుకుని.. వాటిని కరెక్ట్ చేసుకుని.. హెల్తీగా బరువు తగ్గేలా చూసుకుంటే మంచిది.

# ఐటీ ఉద్యోగుల ఆందోళన బాట

**బెంగళూరు, తెలంగాణముచ్చట్లు :**

దేశంలో గత కొన్నిరోజులుగా ఉద్యోగుల పని గంటలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేయాలని ఇన్ఫోసిస్ ఫౌండర్ నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాగా.. ఆ తర్వాత ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ ఏకంగా వారానికి 90 గంటలు పనిచేయాలని పేర్కొనడం మరిన్ని తీవ్ర విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలోనే వివిధ వర్గాల నుంచి రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నారాయణమూర్తి, ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ లాంటి ప్రముఖులు.. పని గంటలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఉద్యోగులు.. దేశంలోనే సిలికాన్ సిటీగా పేరు గాంచిన కర్ణాటక రాజధాని బెంగళూరులో రోడ్డెక్కారు.ఇటు ఉద్యోగం.. అటు కుటుంబాన్ని బ్యాలెన్స్ చేసుకోలేక తీవ్ర సతమతం అవుతుంటే.. అదనపు గంటలు పని చేయాలని పరిశ్రమ పెద్దలు పిలుపునివ్వడంపై టెక్ ఉద్యోగులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు తమ అభిప్రాయాలను కేవలం సోషల్ మీడియాలో వెల్లడించి.. తమ నిరసన వ్యక్తం చేయగా.. ఇప్పుడు ఏకంగా రోడ్లపైకి వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా బెంగళూరు నగరంలోని ఫ్రీడమ్ పార్క్ వద్ద ఇటీవల ఐటీ ఉద్యోగులు ధర్నా చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ టెకీల ఆందోళనకు కార్మిక సంఘాల యూనియన్ అయిన సీఐటీయూ మద్దతు తెలపడంతో ఐటీ ఉద్యోగుల ఆందోళనలు మరింత తీవ్ర రూపం దాల్చినట్లు అయింది.టెక్ ఉద్యోగులు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలని పలు కంపెనీల సీఈఓలు, ఛైర్మన్‌లు పేర్కొంటున్నారు. అదే సమయంలో ఉద్యోగుల పని గంటలను ఇప్పుడు ఉన్న 8 గంటల నుంచి 14 గంటలకు పెంచాలని.. బెంగళూరులోని కంపెనీలు కర్ణాటకలో అధికారంలో ఉన్న సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తున్నాయి. ఐటీ ఉద్యోగులు కన్నెర్ర చేసి.. పని గంటలకు వ్యతిరేకంగా తమ నిరసన గళాన్ని విప్పాయి. ఆరోగ్య కరమైన పని గంటలు–జీవన సమతుల్యత ప్రతి ఉద్యోగి హక్కు అనే నినాదంతో టెకీలు ఇప్పుడు బెంగళూరు నగరంలో ఆందోళన బాట పట్టారు.అయితే టెక్ ఉద్యోగులకు మద్దతుగా సీఐటీయూ మద్దతుగా నిలిచింది. దీంతో ఈ పని గంటల ఉద్యమం క్రమంగా తీవ్రతరం కాబోతున్నదా అనే చర్చ రాజకీయ, కంపెనీల్లో నెలకొంది.

# నష్టాల్లో ఐటీ స్టాక్స్...

**ముంబై, తెలంగాణ ముచ్చట్లు :**



భారత ఐటీ కంపెనీల షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. అమెరికా మార్కెట్లు కుప్ప కూలడంతో దేశీయ టెక్ స్టాక్స్‌పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతోంది. డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార టారిఫ్‌ల ప్రకటన, అమలుతో అమెరికాలో మాంద్యం వస్తుందనే కొత్త భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అక్కడి స్టాక్ మార్కెట్లో పడిపోతున్నాయి. అలాగే అమెరికా మాంద్యంలోకి వెళ్లే అవకాశం ఉందా అన్న ప్రశ్నకు ట్రంప్ సమాధానం దాటవేయడం ఇన్వెస్టర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. అగ్రరాజ్యంలో ఆర్థిక వృద్ధి మందగించిన క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల పడుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పని తీరుపైనే భారత ఐటీ స్టాక్స్ ఆధారపడి ఉంటాయి.అమెరికా వృద్ధి నెమ్మదించినట్లయితే భారత ఐటీ కంపెనీల రెవెన్యూ పడిపోతుంది. అందుకే భారత ఐటీ కంపెనీల షేర్లపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మంగళవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఐటీ స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. నిఫ్టీ ఐటీ సూచీ 2.2 శాతం తగ్గి 36,826 పాయింట్ల స్థాయికి పడిపోయింది. 2024, జులై తర్వాత ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. నిఫ్టీ ఐటీ సూచీలో ఉన్న 10 స్టాక్స్ నెగిటివ్ గానే ట్రేడయ్యాయి. అత్యధికంగా ఇన్ఫోసిస్ కంపెనీ షేర్లు 3.2 శాతం మేర పడిపోయాయి. విప్రో, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ, కోఫోర్జ్ వంటి కంపెనీల షేర్లు 1 నుంచి 2 శాతం మేర క్షీణత నమోదు చేశాయి. ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికాలో మాంద్యం ముప్పు పొంచి ఉందా? అని అడగగా.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమాధానం చెప్పలేదు. ఇన్వెస్టర్లంతా ట్రంప్ అనుసరిస్తున్న వాణిజ్య విధానాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. కెనడా, మెక్సికో, చైనా దేశాలపై ప్రతీకార సుంకాలు పెంచడం కన్స్యూమర్ డిమాండ్ తగ్గిస్తోంది. కార్పొరేట్ పెట్టుబడులు సైతం తగ్గు ముఖం పడతాయి. ఈ ఆందోళన క్రమంలో అమెరికా స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలు నమోదు చేస్తున్నాయి. 3 నెలల్లో 20 శాతం తగ్గిన నిఫ్టీ ఐటీ సూచీ అమెరికా ఆర్థిక వృద్ధి మందగమనం, మాంద్యం భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఐటీ స్టాక్స్ భారీగా అమ్మేస్తున్నారు. నిఫ్టీ ఐటీ సూచీ మూడు నెలల్లోనే దాదాపు 20 శాతం మేర పడిపోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల కోత ఆలస్యం చేస్తుందనే అంచనాలు సైతం ఐటీ స్టాక్స్ పై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.

# జియోను చావుదెబ్బకొట్టిన ఎయిర్ టెల్




**బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు :**

ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా డిస్నీ గ్రూప్‌కు చెందిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్ జట్టు కట్టింది. ఇవి రెండు కలిసి జియో హాట్ స్టార్‌గా ఏర్పడ్డాయి. వినోద రంగంలో ఇవి రెండు పెద్ద సంస్థలు కావడంతో.. పోటీ సంస్థలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. ఎంటర్టైన్మెంట్ రంగంలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్, ఎయిర్టెల్ వంటివి కూడా ఉన్నాయి. జియో హాట్ స్టార్ కలయికతో పై సంస్థలు ఒకింత కలత చెందాయి. మార్కెట్ మొత్తాన్ని జియో హాట్ స్టార్ దున్నేస్తుందని భయపడ్డాయి. అయితే ఇందులో ఎయిర్టెల్ ముందుగానే మేల్కొంది. జియో హాట్ స్టార్‌తో ముప్పు రాకముందే సరికొత్త ప్రణాళిక రూపొందించింది. ప్రపంచ ధనవంతుడు ఎలాన్ మస్క్‌తో జట్టు కట్టింది. మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్‌అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.. దీనిద్వారా స్టార్ లింక్ శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ఎయిర్టెల్ భారత్‌లో అందిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలను ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఎయిర్టెల్ వివరించింది.. స్టార్ లింక్‌కు భారత్‌లో ఉన్న నిబంధనలకు లోబడి ఈ ఒప్పందం ఉంటుందని ఎయిర్టెల్ వెల్లడించింది.. ఇరు సంస్థల సంబంధించి ఇటీవల ఒప్పందం కుదరడంతో.. పరస్పరం సహకరించుకుంటామని అంగీకారం తెలిపాయి.. దీని ద్వారా భారత్లో ఎయిర్టెల్ కస్టమర్లకు స్టార్ లింక్ సేవలు అందుతాయి. అత్యాధునిక శాటిలైట్ కనెక్టివిటీ యూజర్లకు లభిస్తుంది. ప్రపంచ స్థాయి హై స్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సేవలు యూజర్లకు లభిస్తాయి. మారుమూల గ్రామాలకు సైతం వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు లభిస్తాయి.. ఈ ఒప్పందంలో భాగంగా ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి స్టార్ లింక్ పరికరాలను యూజర్లకు అందిస్తాయి. హై స్పీడ్ ఇంటర్నెట్ ద్వారా మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలను అనుసంధానిస్తారు. స్టార్ లింక్ ద్వారా ఎయిర్టెల్ తన నెట్వర్క్ ను విస్తరిస్తుంది. నెట్వర్క్ సామర్థ్యాలను పెంచుకుంటుంది. స్పేస్ ఎక్స్ కూడా ఎయిర్టెల్‌కు క్షేత్రస్థాయిలో ఉన్న మౌలిక సదుపాయాలను వినియోగించుకుంటుంది.అమెరికాతో పోల్చుకుంటే భారత్లో ఎంటర్టైన్మెంట్ రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. దీని ఆధారంగా ప్రతి ఏడాది లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోంది. ముఖేష్ అంబానీకి చెందిన జియో సినిమా హాట్ స్టార్ తో జట్టు కట్టింది. భారతదేశంలోనే ఈ ఎంటర్టైన్మెంట్ పరంగా అతిపెద్ద సంస్థగా ఆవిర్భవించింది. ఇందులో అపరిమితమైన కంటెంట్ యూసర్లకు లభించనుంది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ కలిసి పనిచేస్తున్న నేపథ్యంలో.. త్వరలో ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ఇవి రెండు కలిసి బలమైన సంస్థగా ఏర్పడతాయని తెలుస్తోంది. ఇప్పుడైతే వేగవంతమైన నెట్వర్క్ మీద దృష్టి సారించి.. ఆ తదుపరి ఎంటర్టైన్మెంట్ రంగంలోకి ప్రవేశించాలని ఎయిర్టెల్, స్పేస్ ఎక్స్ భావిస్తున్నాయి. జియో రాకముందు మార్కెట్లో ఎయిర్టెల్ దే ఆధిపత్యం ఉండేది. జియో వచ్చిన తర్వాత ఎయిర్టెల్ మార్కెట్ ను కోల్పోవడం మొదలుపెట్టింది. అయితే ఇప్పుడు స్పేస్ ఎక్స్ తో కలిసి జియో నెట్వర్క్ ను మాత్రమే కాకుండా.. జియో హాట్ స్టార్ పై కూడా ప్రతీ కారం తీర్చుకోవాలని ఎయిర్టెల్ భావిస్తోంది. "వేగవంతమైన నెట్వర్క్ త్వరలో సాధ్యమవుతుంది.. తర్వాత ఎంటర్టైన్మెంట్ రంగంలో అసలైన సినిమా మొదలవుతుందని" ఎయిర్టెల్ వర్గాలు చెబుతున్నాయి.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# అమ్మకానికి అదిలాబాద్ సిమెంట్ కంపెనీ..?



**అదిలాబాద్, మార్చి 13, (న్యూస్ 10) :**
ఆదిలాబాద్ జిల్లాలోని సిమెంట్ పరిశ్రమ పరికరాలు అమ్మేందుకు కేంద్రం టెండర్లు పిలించింది. దీన్ని వ్యతిరేకిస్తున్న స్థానికులు పునః ప్రారంభించాలని అభ్యర్థిస్తున్నారు. ఒకప్పుడు అది ఆదిలాబాద్ జిల్లా వాసులకు ఉపాధి కల్పించిన పరిశ్రమ. ఆ పరిశ్రమ ప్రారంభమైన కొన్నేళ్ళకే మూతపడింది. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తుక్కులో అమ్మేస్తామంటున్న కేంద్రం- భగ్గుమంటున్న జనం ఇంతకీ ఆ పరిశ్రమ మూత పడటానికి గల ప్రధాన కారణమేంటి..? ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ పరిశ్రమ ఇది. ఈ సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) అదిలాబాద్ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 1977 లో శంకుస్థాపన జరిగింది. 1982లో అప్పటి ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంగళరావ్ చేతుల మీదుగా ప్రారంభం అయింది. మొత్తం 772 ఎకరాల భూమిని స్థానిక రైతుల వద్ద ఎకరానికి 2 నుంచి 3 వేల రూపాయలకు ప్రభుత్వం కోనుగోలు చేసింది. ఇక్కడ 170 ఎకరాల టౌన్‌షిప్ నిర్మాణానికి ఏర్పాట్లు చేశారు. 48.18 మిలియన్ టన్నుల లైమ్ స్టోన్ నిల్వలు, సున్నపురాయి పుష్కలంగా ఉన్నట్టు గుర్తించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో 4000 మంది కార్మికులకు ఉపాధి అవకాశాలు దక్కాయి. దేశ వ్యాప్తంగా అనేక చోట్ల ఈ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అమ్మకాలు చేసింది. ఈ సిమెంట్‌తో అనేక పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టారు. అత్యంత నాణ్యత కలిగిన సిమెంటుగా పేరొచ్చింది. సిమెంట్ పరిశ్రమ కొన్నేళ్లపాటు బాగే నడిచి..తర్వాత వచ్చిన నష్టాలు కారణంగా 1995లో మూతపడింది. అప్పటి నుంచి ఎంతో మంది ఈ సిమెంటు పరిశ్రమను పునః ప్రారంభించాలని ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేశారు. అయినప్పటికీ అది జరగలేదు. అలా పరిశ్రమ మొత్తం మూత పడటంతో ఎంతో మంది ఉపాధి కోల్పోయారు. ఎన్నికల వేళ ఆనేక సందర్భాల్లో ఈ సీసీఐ అంశం తెరపైకి వచ్చింది. ఎంతో మంది ప్రజాప్రతినిధులు తమ ప్రభుత్వం వస్తే పునః ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారు. 2018లో కేంద్రమంత్రి అమిత్ షా ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్ళీ వస్తే సీసిఐని పునః ప్రారంభిస్తామన్నారు. అయినా దాని ఊసే లేదు. 2023 ఎన్నికల్లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం కోసం ఆదిలాబాద్ వచ్చారు. దాని ప్రస్తావనే తీసుకురాలేదు. దీంతో చాలా మంది నిరాశ చెందారు. అయినా కూడా ప్రజలు అదిలాబాద్‌లో ఎమ్మెల్యే ఎంపి రెండు సీట్లు బీజేపీకే పట్టం కట్టారు. మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పరిశ్రమను పునరుద్ధరించాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు కార్మికులు. ఆ సంస్థ ఆస్తులను విక్రయించాలన్న కేంద్ర ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడానికి సిద్ధమవుతున్నారు. కేంద్రం ఇటీవల యూనిట్ స్క్రాప్, పరికరాలు విక్రయించడానికి టెండర్లు ఆహ్వానించింది. దీని ప్రారంభ ధర రూ. 43.30 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ప్రజలు. ఉద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇటీవల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ సైతం తన చీ ఖాతాలో ట్వీట్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

బిజేపీ స్థానిక ప్రజాప్రతినిధులు సైతం సీసీఐ ఆస్తులను వేలం వేయకుండా నిరోధించడంలో విఫలమ య్యారని, ఎన్నికల హామీని నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తేలేదని స్థానిక ప్రజలు కార్మిక సంఘాల నాయకులు వాపోతున్నారు సీసీఐని పునరుద్ధరిం చకపోతే భూమిని కేంద్రం రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. 1970ల్లో రైతులు నామమాత్రపు ధరలకు భూములు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు భూముల ధరలు విపరీతంగా పెరిగినందున వారి భూములను తిరిగి ఇస్తే న్యాయం జరుగుతుందన్నారు. లేదంటే సీసీఐని పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తు న్నారు. కార్మికుల అభిప్రాయం ప్రకారం, సీసీఐ సిమెంట్ పరిశ్రమ గురించీ ప్లాంట్‌కు సొంత భూమి ఉంది. సిమెంట్ ఉత్పత్తికి ముడి పదార్థం, సున్నపురాయి సరిపడ ఉంది. అందుకే పరిశ్రమను పునః ప్రారంభించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# పవన్ ఫ్యాన్స్ జగ్గారెడ్డికి సపోర్ట్ చేస్తారా

**మెదక్,తెలంగాణ ముచ్చట్లు :**
సంగారెడ్డికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి నటనా రంగంలోకి అడుగు పెడుతున్నారు. త్వరలోనే తాను సినిమా రంగంలోకి వస్తున్నానని జగ్గారెడ్డి స్వయంగా ప్రకటించారు. ఓ ప్రేమ కథలో తాను ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లుగా చెప్పారు. నా ఒరిజనల్ క్యారెక్టర్ కు సినిమాలోని రోల్ అద్దం పట్టేలా ఉంటుదని అందుకే సినిమాలో నటిస్తున్నానని తెలిపారు. పీసీసీ, సిఎం ల అనుమతి తీసుకుంటానన్నారు. అయితే ఈ సినిమా స్టోరీని ఇంత వరకూ వినలేదని.. ఈ ఉగాదికి సినిమా స్టోరీ వింటానన్నారు. వచ్చే ఉగాదికి సినిమా విడుదల కానుందని ముహుర్తం ఖరారు చేశారు. ఈ సినిమాను ఎవరు తీస్తున్నారు.. దర్శకుడు ఎవరు అన్నది జగ్గారెడ్డి చెప్పలేదు కానీ.. ఒక వ్యక్తి కలిసి.. నా క్యారెక్టర్‌కు తగ్గట్టుగా క్యారెక్టర్ ఉన్న సినిమా ఉందని చెప్పాడన్నారు. సినిమాలో నటించమని అడిగారన్నారు. ఇంటర్వెల్ ముందు మొదలయ్యే పాత్ర, సినిమా చివరి వరకు ఉంటుందన్నారు. జగ్గారెడ్డి సీనియర్ నేత. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇలా పలు పార్టీల్లో పని చేశారు. ఇటీవల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచినా ఆయన ఓడిపోయారు. గెలిచి ఉంటే తనకు మంత్రి పదవి వచ్చేదని ఆయన ఫీలవుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పదవి కోసం ఆయన గట్టిగానే ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే జగ్గారెడ్డి మాత్రం తనకు ఎమ్మెల్సీ కోసం ప్రయత్నించలేదని జెట్టి కుసుమకుమార్ కోసం ప్రయత్నించానని చెబుతున్నారు. పార్టీలో ఆయనకు పెద్దగా పని లేదు.. ప్రభుత్వంలోనూ ఆయనకు ఎలాంటి పదవి లభించలేదు. దాంతో రాజకీయంగా ఖాళీగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయన సినిమా రంగంపై అదీ కూడా నటనా రంగంపై దృష్టి పెట్టడం కాంగ్రెస వర్గాలను ఆశ్చర్యపరుస్తున్నాయి. జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ గతంలో తనకు జగ్గారెడ్డి అంటే చాలా ఇష్టమని చెప్పారు. ఆయన స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దాడులు చేస్తున్నారని తెలిసినా సరే జగ్గారెడ్డి సమైక్య వాదం వినిపించారు. అందుకే ఒక మాట మీద నిలబడే నాయకుడు అని ఆయనను పవన్ అభినందించేవారు. ఇప్పుడు నేరుగా జగ్గారెడ్డి సినిమాల్లోకే ఎంట్రీ ఇస్తున్నారు. ఆయనకు పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ అండగా నిలిచే అవకాశం ఉంది. సినీ ఇండస్ట్రీలో రామిరెడ్డి తర్వాత ఆ స్థాయి కటౌట్ ఉన్న విలన్ ఇప్పటి వరకూ లేరని .. సినీ ప్రేమికులు చెబుతూంటారు. ఇప్పుడు జగ్గారెడ్డి తన మొదటి సినిమాలో బలమైన ముద్ర వేస్తే.. చాలా సులువుగా ఆయన టాలీవుడ్‌లో డిమాండ్ ఉన్న నటుడిగా మారే అవకాశం ఉంది. అయితే ఇది తన క్యారెక్టర్ కు దగ్గరగా ఉంది కాబట్టే అంగీకరించానని పూర్తి స్థాయిలో నటుడిగా మారే ఉద్దేశం లేదని జగ్గారెడ్డి అనుచరులకు చెబుతున్నారు. అయితే రాజకీయాలపై పూర్తిగా విముఖంగా ఉన్న ఆయన .. వారసులను ఇప్పటికే ప్రజల్లోకి పంపుతున్నారు. ఇక సినిమాలపై దృష్టి పెడతారేమో చూడాల్సి ఉంది.

# సర్కార్ తెలంగాణది.. ఆధిపత్యం కేంద్రానిది.



**హైదరాబాద్, మార్చి 13, (న్యూస్ 10) :**
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే, ఆ పార్టీకి రాజకీయంగా లాభమా, నష్టమా అని ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికీ, దాని చుట్టూ కేంద్రమే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైకమాండ్‌ను కలవడానికి మాత్రమే ఢిల్లీ వెళ్లేవారు. కానీ, రేవంత్ రెడ్డి హైకమాండ్‌ను కలవడం కంటే కేంద్ర మంత్రులతో భేటీల కోసమే ఎక్కువగా వెళ్తున్నారు. ప్రధాన మంత్రిని కలిసేందుకు ఆయన తరచూ ప్రయత్నిస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి కలుస్తూ వస్తున్నారు. అంతేకాక, కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినప్పుడు వారిని ఇంటికి ఆహ్వానించి సన్మానిస్తున్నారు. అలా కుదరనప్పుడు విమానాశ్రయానికి పంపి స్వాగతం పలుకుతున్నారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తనకు పరిచయం ఉన్న కేంద్ర నేతలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా వెళ్లి కలిసి, పరిచయాలను విస్తరించుకుంటున్నారు. మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇతర మంత్రులు కూడా ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఎవరితోనైనా భేటీ అవుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనల వల్లే కొన్ని పనులు సాధ్యమవుతున్నాయని వారి వాదన. అయితే, కాంగ్రెస్ మంత్రులు, సీఎం ఇలా అవసరానికి మించి కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తే, రాష్ట్ర నేతలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ, తమ నిజాయితీపై హైకమాండ్‌కు ఎలాంటి సందేహం రాదన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు తమ పనులను కొనసాగిస్తున్నారు. కానీ, కొన్ని విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం తమ చేతుల్లోంచి జారిపోతుందేమోనన్న ఆందోళన హైకమాండ్‌లో కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# యధేచ్చగా ఇసుకను తవ్వేస్తున్నారు



**ములుగు, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీరు పేద కుటుంబాలకు ఇండ్ల కోసం వాగులోనుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా రైతులకు మిర్చి కల్లాలకు గాని, నూతన ఇండ్లకు తోలుకోవచ్చని ఆదేశించింది. కొంత మంది దీనిని ఆసరాగా చేసుకుని యూనియన్ పేరుతో ఇష్టారాజ్యంగా పగలు రాత్రి అనే తేడా లేకుండా హనుమంతు వాగును తవ్వేస్తున్నారు. జిల్లాలోని కన్నాయి గూడెం మండలం బుట్టయిగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్ల యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యూని యన్ ఉంటే ఇసుక పుష్కలంగా తవ్వుకోవచ్చని, అంతే కాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ఎవరైనా ప్రశ్నిస్తే మాకు యూనియన్ ఉందని అధ్యక్షుడు పేరు చెప్పి, విచ్చలవిడిగా రవాణా చేసుకోవ చ్చనే దిశగా అక్ర మార్కులు ఆలోచిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సపోర్ట్ దండిగా ఉండడంతో రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు ఒక్క ఇసుక లోడ్ ట్రాక్టర్‌కు 1200 రూపాయలు తీసుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ అధికారుల కళ్ళముందే ఇంత జరుగు తున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవు తున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ ఇసుక రవాణా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.




## కాలుష్య నగరంగా కరీంనగర్.!

**కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు :**
దేశ రాజధాని ఢిలీ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఇప్పటికే కాలుష్య నగరాల జాబితాలో చేరిపోయాయి. ఇక ఇప్పుడు చిన్న నగరాలు, పట్టణాల్లో కూడా కాలుష్యం పెరుగుతోంది. దీంతో గాలి నాణ్యత పడిపోతోంది. తాజాగా కరీంనగర్‌లో వాయు కాలుష్యం సాధారణ స్థాయిని దాటింది. వాహన ఉద్గారాలు: కరీంనగర్ ఒక అభివృద్ధి చెందుతున్న పట్టణం కాబట్టి, వాహనాల సంఖ్య పెరగడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్‌లు, పర్టిక్యులేట్ మ్యాటర్ వంటి కాలుష్య కారకాలు గాలిలో చేరుతున్నాయి.కరీంనగర్ చుట్టూ ఉన్న చిన్న తరహా పరిశ్రమలు లేదా గ్రానైట్ ఉత్పత్తి యూనిట్ల నుండి వెలువడే దుమ్ము మరియు రసాయన వాయువులు గాలి నాణ్యతను దెబ్బతీస్తాయి.

**వ్యవసాయ వ్యర్థాల దహనం:**
సమీప గ్రామీణ ప్రాంతాల్లో పంట వ్యర్థాలను తగలబెట్టడం వల్ల వచ్చే పొగ కరీంనగర్‌లోని గాలిని కలుషితం చేస్తుంది, ముఖ్యంగా శీతాకాలంలో చెత్త దహనం, వేసవిలో నిత్యం రగిలే డంపింగ్ యార్డు కాలుష్యాన్ని పెంచుతున్నాయి.

**నిర్మాణ కార్యకలాపాలు..**
పట్టణ విస్తరణతో పెరిగిన భవన నిర్మాణాలు, రోడ్ల విస్తరణ వంటివి దుమ్మును గాలిలో వ్యాపింపజేస్తాయి. విద్యుత్ కోతల సమయంలో డీజిల్ జనరేటర్ల వాడకం కూడా కాలుష్యాన్ని పెంచుతుంది, ఇది తెలంగాణలోని ఇతర నగరాల్లో కూడా గమనించబడింది.

**గాలి నాణ్యతపై ప్రభావం:**
ంఖిఎ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్): గాలి నాణ్యత సూచిక 0?50 మధ్య ఉంటే స్వచ్ఛమైనదిగా, 100?200 మధ్య ఉంటే మోస్తరుగా, 200 పైన ఉంటే ప్రమాదకరంగా పరిగణించబడుతుంది. కరీంనగర్‌లో కాలుష్యం పెరగడం వల్ల అఖఐ స్థాయి పెరిగి, ఆరోగ్యానికి హాని కలిగించే స్థితికి చేరుకుంటుంది.

**ఆరోగ్య సమస్యలు:**
2.5 వంటి సూక్ష్మ కణాలు ఊపిరితిత్తుల్లో చేరి శ్వాసకోశ వ్యాధులు, అస్తమా, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి. పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతారు.

**పర్యావరణ ప్రభావం:**
కాలుష్యం వల్ల ఆమ్ల వర్షాలు, మొక్కల పెరుగుదలలో అవరోధాలు వంటి సమస్యలు తలెత్తవచ్చు.

**ప్రస్తుత పరిస్థితి..**
కరీంనగర్‌లో ప్రస్తుత(ంఖిఎ) 104 గా నమోదవుతోంది.
తాజా అఖఐ డేటా (మార్చి 12, 2025, ఉదయం 8:37:
ంఖిఎ స్థాయి: 112 (పేలవం ?)
కేజే 2.5: 42’D/m³ (ౌ}ం 24గంటల సిఫార్సు పరిమితి 15’ఇ/ఎట కంటే 2.8 రెట్లు ఎక్కువ)

**ఆరు శ్రేణులుగా విభజించారు:**
0?50 (మంచిది ) :
గాలి నాణ్యత ఆరోగ్యకరంగా ఉంటుంది.
51100 (సంతృప్తికరం): సున్నితమైన వ్యక్తులకు స్వల్ప ఇబ్బంది కలగవచ్చు.
101200 (పేలవం): సున్నితమైన సమూహాలకు ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు.
201300 (చాలా పేలవం ?: సాధారణ జనాభాకు కూడా ప్రభావం చూపుతుంది.
301?400 (తీవ్రం ): తీవ్ర ఆరోగ్య సమస్యలు.
401?500 (ప్రమాదకరం : అత్యవసర స్థితి.
కరీంనగర్‌లో అఖఐ 112 ఉంటే, ఇది ‘పేలవం‘ శ్రేణిలోకి వస్తుంది. దీని అర్థం సున్నితమైన వ్యక్తులు (పిల్లలు, వద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు) బయట ఎక్కువసేపు ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనవచ్చు.

సర్కార్ తెలంగాణది.. ఆధిపత్యం కేంద్రానిది.
హైదరాబాద్, మార్చి 13, (న్యూస్ 10) : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తే, ఆ పార్టీకి రాజకీయంగా లాభమా, నష్టమా అని ఎవరూ కచ్చితంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అయినప్పటికీ, దాని చుట్టూ కేంద్రమే తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హైకమాండ్‌ను కలవడానికి మాత్రమే ఢిల్లీ వెళ్లేవారు. కానీ, రేవంత్ రెడ్డి హైకమాండ్‌ను కలవడం కంటే కేంద్ర మంత్రులతో భేటీల కోసమే ఎక్కువగా వెళ్తున్నారు. ప్రధానమంత్రిని కలిసేందుకు ఆయన తరచూ ప్రయత్నిస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా వెళ్లి కలుస్తూ వస్తున్నారు. అంతేకాక, కేంద్ర మంత్రులు తెలంగాణకు వచ్చినప్పుడు వారిని ఇంటికి ఆహ్వానించి సన్మానిస్తున్నారు. అలా కుదరనప్పుడు విమానాశ్రయానికి పంపి స్వాగతం పలుకుతున్నారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా తనకు పరిచయం ఉన్న కేంద్ర నేతలతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. సందర్భం వచ్చినప్పుడల్లా వెళ్లి కలిసి, పరిచయాలను విస్తరించుకుంటున్నారు. మరోసారి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఢిల్లీ వెళ్తున్నారు. ఇతర మంత్రులు కూడా ఈ విషయంలో వెనక్కి తగ్గడం లేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తాము ఎవరితోనైనా భేటీ అవుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనల వల్లే కొన్ని పనులు సాధ్యమవుతున్నాయని వారి వాదన. అయితే, కాంగ్రెస్ మంత్రులు, సీఎం ఇలా అవసరానికి మించి కేంద్రంతో సన్నిహితంగా ఉంటున్నారని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తే, రాష్ట్ర నేతలకు సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అయినప్పటికీ, తమ నిజాయితీపై హైకమాండ్‌కు ఎలాంటి సందేహం రాదన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు తమ పనులను కొనసాగిస్తున్నారు. కానీ, కొన్ని విషయాల్లో తెలంగాణ ప్రభుత్వం తమ చేతుల్లోంచి జారిపోతుందేమోనన్న ఆందోళన హైకమాండ్‌లో కలిగే పరిస్థితులు కనిపిస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన అరుదైన చికిత్స



-వివరాలు వెల్లడించిన డాక్టర్ భరత్ బాబు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి లో నిర్వహించే అరుదైన శస్త్ర చికిత్సను ఖమ్మం ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంత ంగా నిర్వహించినట్లు ప్రముఖ వైద్యులు ఎండి జనరల్ మెడిసిన్ కేసోజు భరతాబాబు తెలిపా రు. బ్రతకను అనుకున్న తనకు ప్రశాంతి ఆసు పత్రి పునర్జన్మనిచ్చిందని ఎంతో కష్టపడి ఆపరే షన్ చేసి నన్ను బతికించారని వైద్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని పేషంట్ షేక్ నజీమా తెలిపింది. మంగళవారం ఖమ్మం నగరంలోని ప్రశాంతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆసుపత్రి వైద్యులు కేసోజు భరత్ బాబు, బస వయ్య చౌదరి, కుసువరాజు రవి, జీవన్ కు మార్, హేమంత్ పాటిబండ్ల మాట్లాడారు. కోదాడకు చెందిన 40 సంవ త్సరాల షేక్ నజీమా అనారోగ్యంతో బాధపడుతూ హైదరా బాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 11 రోజు లు ఉండి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వ హించి శస్త్ర చికిత్స నిర్వహిస్తామని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లారని పొట్ట భాగంలో ఓపెన్ చేసి పేగులు, గర్భసంచి, మూత్ర నాళా లు గడ్డలతో అతుక్కుని ఉన్నాయని ఆపరే షన్ చేస్తే ప్రాణానికి ప్రమాదమని కుట్లు వేసి కోదాడకు పంపారని తెలిపారు. నజీమా ఆరోగ్యం బాగా క్షీణించడంతో కుటుంబ సభ్యు లు ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రికి తీసుకు వచ్చారని వారు తెలిపారు. ఇక్కడి వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి పేషెంట్ కు ధైర్యం చెప్పి కొన్ని రోజులు పరిశీలనలో ఉంచి న అనంతరం ఆరు గంటల పాటు శ్రమించి నజీమాకు అరుదైన శస్త్ర చికిత్సను నిర్వ హించినట్లు వైద్యులు తెలిపారు. 10 రోజులు ఐసియులో 24 గంటలు అబ్జర్వేషన్లో ఉంచిన ట్లు ప్రస్తుతం ఆమెకోలుకుందని డిశ్చార్జ్ చేస్తు న్నామని వారు తెలిపారు. హైదరా బాద్, విజయవాడ లాంటి కార్పొరేట్ ఆసు పత్రులకు ధీటుగా అరుదైన శస్త్ర చికిత్సను అతి తక్కువ ఖర్చుతో చేసి ప్రాణాలను కాపాడి నట్లు వారు తెలిపారు. ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందు బాటులో ఉన్నా యని ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లకుం డా ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రిలోని సేవలను పొందవచ్చునని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు వరంగల్, నల్లగొండ, కృష్ణా జిల్లా ఇతర జిల్లాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం ప్రశాంతి ఆసుపత్రికి వస్తున్నారని తెలి పారు. రోగుల ప్రాణాలను ప్రాణాలను కాపాడ టమే లక్ష్యంగా ప్రశాంతి ఆసుపత్రిలో వైద్య సేవలను అందిస్తు న్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో నాణ్యమై_న వైద్యం అందించడమే ప్రశాంతి లక్ష్యమ న్నారు. ఈ కార్యక్ర మంలో ఆసుపత్రి నిర్వాహ కులు చింతోజు మధు సూదన్, సిబ్బంది బీరు బాబు, శివ, నరేష్, ప్రదీప్, నజీమా తదితరులు పాల్గొన్నారు.



## వేతనాలు చెల్లించాలని పారిశుద్ధ కార్మికులు భిక్షాటన

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలో పరిశుద్ధ కార్మికుల మండల అధ్యక్షురాలు గట్టమ్మ ఆధ్వర్యంలో కార్మికులకు వేతనాలు చెల్లించాలని బిక్షటన చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గట్టమ్మ మాట్లాడుతూ.. గత ఏడు నెలలుగా జీతాలు లేక పరిశుద్ధ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నామని, తమ ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారిందని తమ పిల్లల ఫీజులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని, ఆవేదన వ్యక్తం చేశారు. మేము చేస్తున్న భిక్షాటన తోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతు ందని, ప్రభుత్వం కనికరించాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పరిశుద్ధ కార్మికులకు జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు గట్టమ్మ రేణుక, చెన్నమ్మ, లాలి, వెంకటమ్మ, శారద, శబియా, అలివేల, మరియమ్మ, నాగమ్మ, గిరమ, మజీదు, నిరంజన్, శాంతయ్య వెంకటేష్ బాలయ్య రాములు ఆంజనేయులు గాలయ్య, చిన్న కురుమన్న, ఇబ్రహీం, చంద్రయ్య, నాగేంద్రం, సుందరయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రద్ధతో విద్యను చదవాలి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోని పల్లి గ్రామం ప్రైమరీ పాఠశాలను బుధవారం రోజు పెద్దమందడి ఎంఈఓ బాణం విష్ణు, మదిగట్ల-మోజర్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు వరప్రసాద రావులు సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయునిరాలు భారతితో కలిసి విద్యార్థిని, విద్యార్థు లకు టై, బెల్టు, ఆటవస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దమందడి ఎంఈఓ బాణం విష్ణు మాట్లాడుతూ... అనారోగ్యాల బారిన పడకుండా సూచి శు భ్రతతో సంప్రదాయ దుస్తులతో ఉండాలని వారు తెలి పారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్యను ఇష్టంతో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని వారు సూచించారు. విద్యార్థులకు టై, బెల్టులు, ఆట వస్తువులు అందజేశారు. పాఠశాలకు 2 వాల్ బోర్డులు, ఒకటి సౌండ్ సిస్టం వైర్లెస్ ఆమ్ప్లి ప్లేయర్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విష్ణు తో పాటు మదిగట్ల-మోజర్ల కాంప్లెక్స్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయుడు వరప్రసాదరావు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య ఉపాధ్యాయురాలు భారతి అంగన్వాడి ఉపాధ్యా యురాలు జి మంజుల సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

### నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో
## నో స్మోకింగ్ డే ప్రోగ్రాం




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారం తో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష, రఘునాథపాలెం ఎంజెపిటిబిసి బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఎస్సె రైటింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరించినందుకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.సంజీవరావు, పిఈటి డి. క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

## గాంధీ నగర్లో దొంగల కాల్పులు

**చిత్తూరు, తెలంగాణ ముచ్చట్లు :**
చిత్తూరు జిల్లా గాంధీనగర్లో కాల్పుల కలకలం రేగింది. ఓ షాపులోకి చొరబడ్డ ఆరుగురు దొంగలు తుపాకులతో బీభ త్సం సృష్టించారు. అప్రమత్తమైన యజమాని పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వారు వెంటనే వచ్చి దొంగలను పటు ్టకొనే ప్రయత్నం చేశారు. దీంతో ఓ వ్యక్తి మొదటి అంతస్తు నుంచి దూకడంతో గాయాలయ్యాయి. చాకచక్యంగా వ్యవహ రించిన పోలీసులు అతడితో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. 2 తుపాకులు, బుల్లెట్లు స్వాధీనం చేసుకునట్లు సమాచారం.

## ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి

**- కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు**
**- పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌ కర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలిం చారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమ స్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికా రులను పంపించి ప్రతిపాదనలు సిద్దం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో





వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.

# తెలంగాణ ప్రజల కలల సాకారానికే బడ్జెట్

మొదటిపేజీ తరువాయి
చేసుకున్నామన్నారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ తెలిపారు. సచి వాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిం చుకున్నామని, అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడు గులు వేస్తోందని జిష్ణుదేవ్ వర్మ తన ప్రసంగంలో పేర్కొన్నారు. రాష్ట్రానికే రైతులే ఆత్మ అని.. వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వారే అన్నదాతలని.. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతు ఇవ్వడం, వారిని శక్తివంతులుగా తీర్చేదిద్దే బాధ్యత తమ ప్రభుత్వానిదేనన్నారు. దేశంలోనే అత్యది.కంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని.. రైతులకు రుణమాఫీ చేశామని, రైతుల రైతుల పట్ల మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని.. ఎకరా నికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని.. రైతునేస్తం అమలు చేస్తున్నట్లు చెప్పారు. వరి రైతులకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాలక్ష్మి గేమ్ ఛేంజర్ పథకమని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న ట్లు చెప్పారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాం తరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభి వృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలం గాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు.తెలంగాణ స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు.

260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణ మాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. రుణమాఫీతో రూ.20, 616.89కోట్లతో 25. 35లక్షల మంది రైతులకు లబ్ధి కలిగిం దన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమ న్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అంది స్తున్నట్లు చెప్పారు. ఏడాదికి ఎకరాకు రూ.12వేలకు పెంచినట్లు వివరించారు.


### రాష్ట్ర బడ్జెట్లో ఓయూకు
## రూ. 1000 కోట్లు కేటాయించాలి..

మొదటిపేజీ తరువాయి
సంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అభి ప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలు, యూనివర్సిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న యూనివర్సిటీల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమ ంత్, గర్ల్స్ కన్వీనర్ స్వాతి, నాయకులు వెంకటేష్, అంజి, క్రాంతి, విజయ్, తిరుపతి, పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవాలు

**వేములవాడ, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరా జేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 16 నుండి ఐదు రోజుల పాటు శ్రీ శివ కళ్యాణ మహోత్సవాలు వైభవంగా జరగనున్నా యి. ఆదివారం ఉదయం స్వస్తి పుణ్యా వచనం, అంకురా ర్పణ, దేవతాహ్వానం, 17న శ్రీ శివ కళ్యాణం, 19వ తేదీన రథోత్సవం, 20వ తేదీ రోజున ధర్మగుండంలో త్రిశూలయాత్ర, రాత్రి దేవాలయంలో ఏకాదశావరణలు జరుగుతాయి. ఐదు రోజుల పాటు దేవాలయంలో అన్ని ఆర్జిత సేవలు, నిత్య కళ్యాణం, అభిషేకాలు, అన్న పూజలు తదితర పూజలు అన్నిటిని రద్దు చేసినట్లు ఆలయ ఈఓ వినోద్ రెడ్డి తెలిపారు. కళ్యాణోత్సవంలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

### నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి,
## ఆశీర్వదించిన ఆదిత్య రెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
మదనపురం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్ కూతురు వివాహం కొత్తకోట పట్టణంలో బిపిఆర్ గార్డెన్స్ లో బుధవారం ఘనంగా జరిగింది . ఇట్టి వివాహానికి వనపర్తి నియోజకవర్గ యువ నాయ కుడు, ఏఐపీసీ నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై ప్రియాంక , పవన్ కుమార్‌కు పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ సరదా గా గడిపారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి వనపర్తి జిల్లా అధ్యక్షుడు గంగు మాధవరెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఐటి రీజినల్ సెక్రటరీగా మహమ్మద్ ముజీబ్ ఎన్నిక

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం, నల్గొండ జిల్లాల రీజి నల్ సెక్రటరీగా కేజీ సిరిపురం ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మొహమ్మద్ ముజీబ్ ఎన్ని కయ్యారు. వారి నియామకం పట్ల పలువురు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు జిల్లాల్లో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటూ సంఘ ఆశ యాలను సాధించడానికి, సంఘ పటిష్టతకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్ప గించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో
## ముస్లిం మైనార్టీలను విస్మరించింది

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని ఖమ్మం పార్ల మెంట్ కాంటెస్ట్ అభ్యర్థి మైనార్టీ నేత "షేక్ మహమ్మద్ రసూల్" ఆరోపించారు. తెలంగాణలో 14శాతం ముస్లింలు వున్నా ఒక మంత్రి పదవి లేదు,రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ లేవు ఎమ్మెల్యేలు కోటాలో ఎమ్మెల్సీ పదవికి మరొకసారి ముస్లింలకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వారు ఉండటం వలన ముస్లిం మైనార్టీలకు పదవులు దక్క కుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తెలం గాణలో ఉన్న ముస్లిం మైనార్టీలు ఆలోచించాలని బిజెపి తొత్తులు కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నారని అది గ్రహి ంచాలని అన్నారు. ఇప్పటికైనా ముస్లిం మైనార్టీ నాయ కులందరూ ఏకతాటిపైకి రావాలని చెప్పడం జరిగింది.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పటిష్ట కార్యాచరణ

**అదనపు తరగతి గదిలో నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి**

**ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**

సుల్తానాబాద్ పట్టణంలో మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు.సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, వీరిని ఫాలో అప్ చేస్తూ మార్చి 31లోగా ఫీజు చెల్లించేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మార్చి 31 లోపు పూర్తి స్థాయిలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినట్లయితే 25% రిబేట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండల హెడ్ క్వార్టర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీ హెచ్ఎస్ స్కూల్‌లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్ లేదా పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్ఎంఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, వసతులపై ప్రత్యేక దృష్టిని పెట్టాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

గురుకులాల్లో నాణ్యమైన భోజనం, పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలు, కస్తూరిబా విద్యాలయాల్లో ఫుడ్ సేఫ్టీ, వసతుల కల్పన, ఇతర అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 110 గురుకులాలు ఉన్నాయని, భోజనం, ఇతర వసతులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ కలెక్టర్ కు వివరించారు. గురుకులాల్లో తాగునీరు, టాయిలెట్స్, మెష్ డోర్స్, కాంపౌండ్ వాల్స్, ఇతర మౌలిక వసతుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ గురుకులాల్లో సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికీ తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గురుకులాల్లో కల్పిస్తున్న వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గురుకులాల్లోని అన్ని వసతులు బాగుండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల విద్యాలయాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని, బియ్యం, పాలు, కూరగాయలు, ఇతర సరకులు నాణ్యతగా ఉండాలన్నారు. మైనర్ రిపేర్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా గురుకులాలకు నీటి సరఫరా జరగాలన్నారు. సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనంతో పాటు పరిశుభ్రత, టాయిలెట్ల నిర్వహణ బాగుండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఈవో వాసంతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, వివిధ గురుకులాల అధికారులు పాల్గొన్నారు.

# కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలకు సిద్ధంకండి

**- ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం**

**- ఏప్రిల్ నెల మొత్తం పూలే అంబేద్కర్ జనజాతరలు**

**- కేవీపీఎస్ వరంగల్ జిల్లాస్థాయి సమావేశంలో**

**- రాష్ట్ర ప్రధాన కార్యదరి స్కైలాబ్ బాబు**

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**




శాస్త్ర సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని ఈ వివక్షపై ప్రతిఘటన పోరాటాలకు నేటితరం సిద్ధం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ శివనగర్ రఘు నాథ భవన్లో కెవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్ ఆవుల ఉదయ్ కుమార్ ను అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేవీపీఎస్ ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించుకొని కులవివక్షపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.నేటికి దళితులకు గుడి ప్రవేశంలేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినక పోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు. వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగ బద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు.

కులవివక్ష అంటరానితనం కుల దురహంకార హత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్య లకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితుల రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ రంగయ్య మాట్లాడుతూ జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతి ఘటన పోరాటాలు నిర్మించాలన్నారు జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారు ప్రభుత్వ అధికార యంత్రాంగం వివక్ష నిర్మూలనకు సహకరించాలన్నారు. కేవీపీఎస్ జిల్లాకార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం యొక్క హీనస్థితికి అద్దంపడుతుందన్నారు. యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో వరుణ్ కుమార్ పోడేటి దయాకర్ సింగారపు ప్రకాష్, ఎలీషా దేవరకొండ శ్రీనివాస్ ధరిపల్లి కుమారస్వామి సింగారపు సుమన్ ఎలిషా చింత కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ కాలనీ, విద్యానగర్ కాలనీలో అక్రమంగా నిలువచేసిన అక్రమ రేషన్ బియ్యం స్థావరాలపై కరీంనగర్ యూనిట్ విజిలెన్స్ అధికారులు మంచిర్యాల సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ అల్లం పోచయ్య వారి సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఆయా దాడులలో పురాణం రవి, టేకి కనకయ్య, రాజులు ఆయా కాలనీలో అక్రమంగా నిలువ చేసిన సుమారు70 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు 2.73 లక్షల రూపాయలు ఉంటుందన్నారు. వీరు ఆహార భద్రత కార్డుదారుల నుండి తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించలనే ఉద్దేశంతో స్థావరాలను ఏర్పాటు చేసుకొని బియ్యం నిల్వ చేసినట్టు తెలిపారు. దాడులలో విజిలెన్స్, ఎన్ఫోర్మెంట్స్ సిఐలు ప్రశాంత్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# డిఆర్‌సిసి కేంద్రం సామర్థ్యాన్ని పెంచాలి





**- బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**- బాల సముద్రంలోని కాంపోస్ట్ యార్డులో ఆకస్మిక తనిఖీ....**

**జిడబ్ల్యూఎంసీ, తెలంగాణ ముచ్చట్లు :**

డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్ (డిఆర్‌సిసి)యందు పొడి చెత్త సామర్థ్యాన్ని పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అభిప్రాయ పడ్డారు. హనుమకొండలోని బాల సముద్రంలో గల కాంపోస్ట్ యార్డులో బుధవారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి డిఆర్‌సిసి కేంద్రంతో పాటు కంపోస్టు యూనిట్, వర్మి కంపోస్టు తయారీ ప్రాంతం కోకా పిట్ యూనిట్‌ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిఆర్‌సిసి కేంద్రానికి ప్రతిరోజు ఒక టన్ను పొడి చెత్త చేరేలా చర్యలు తీసుకోవాలని స్వచ్ఛ ఆటో దారులు పొడి చెత్తను తప్పనిసరిగా అందజేయాలని నిర్వహిస్తున్న రిజిస్టర్‌ను కమిషనర్ పరిశీలించారు. తడి చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చాలని అనంతరం వర్మి కంపోస్టు ఎరువు తయారు చేసే ప్రాంతంలో పర్యటించి ఎరువు తయారి విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కోకా పిట్ యూనిట్‌ను పరిశీలించి ప్రతి రోజూ ఉత్పత్తి అయ్యే కొబ్బరి ఉత్పత్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సి ఎంహెచ్ఓ డా.రాజారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్‌లు అనిల్ సంపత్ రెడ్డి వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీసీపీ కరుణాకర్



**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పెద్దపెల్లి జిల్లా పోలీస్ శాఖలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా వచ్చిన కరుణాకర్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం హనుమకొండ పట్టణంలోనీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ విగ్రహ సెంటర్ నుండి వరంగల్ జిల్లా కలెక్టరెట్ వరకు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి,అక్కడినుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర కొనసాగించి కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ వినతిపత్రాలు అంద జేశారు. పాదయాత్రను డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రౌతు రమేష్, చుంచు రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారం గానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. 24- 25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో కేవలం 6.3 శాతం నిధులు కేటాయించి ఎన్నికల హామీని తుంగలో తొక్కిందన్నారు. బుధ వారం ప్రారంభమైన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని చెప్పారు. అసర్ నివేదిక ప్రకారం 5.4 శాతం పాఠశాలలో టాయిలెట్స్ లేవని 19 శాతం బడులు పాడుబడ్డాయన్నారు. పాఠశాలలో 27శాతం బాలికలకు మూత్రశాలల సౌకర్యం లేవని అసర్ నివేదిక స్పష్టంగా పేర్కొందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన అబ్ స్ట్రాక్ నివేదిక ప్రకారం 11.95 శాతం పిల్లలు డ్రాప్ అవుట్‌గా మారి బడి బయట ఉన్నారని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డ్రాప్ అవుట్ 29 శాతం ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అంతర్జాతీయ మోడల్ స్కూల్‌లను ప్రతి మండల కేంద్రంలో ప్రారంభించా లని డిమాండ్ చేశారు. గురుకులాలకు, సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, గురుకులాలలో,సంక్షేమ వసతి గృహాలలో పౌష్టికాహారం అందించాలని కోరారు. ప్రభుత్వ విద్యాలయంలో నాణ్యమైన ,సమాన విద్యను అందించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను పరిరక్షించాలని కోరారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు. ఈ పాదయాత్రలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పసుల దాసు, గొవింద్ అనిత,దుర్గం పుష్పలత, గాజుల రాజు, సందెల పాల్,గొవింద్ ప్రతాప్ పాల్గొన్నారు.

### ఏబీవీపీ ఆధ్వర్యంలో..

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని కాకతీయ యూనివర్సిటీ ఏబీవీపీ ప్రెసిడెంట్ మెరుగు సాయికుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తుంద'న్నారు. గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం 7% నిధులే కేటాయించిందని వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదన్నారు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 90% మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులేనని,వారందరూ కూడా ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారన్నారు. కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో కాకతీయ లిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పూజలి సంయుక్త, సాయిప్రియా, అభినయ్ ,ఫణీంద్ర, తరుణ్,సాగర్, ఉదయ్, పాల్గొన్నారు

### నర్సంపేటలో..

అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ నర్సంపేట నగర కార్యదర్శి రాకేష్ కోరారు.నర్సంపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు విద్యార్థులను, ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారు. కానీ గెలిచాక ఆరు గ్యారంటీలు పక్కనపెట్టి పనికిమాలిన రాజకీయాలు చేస్తుంది అని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించకపోతే క్యాంప్ కార్యాల యాలు ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జయముఖి కలశాల ప్రెసిడెంట్ ప్రణయ్, సాయి, అభిరామ్, అనదీప్ తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో..

బడ్జెట్‌లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తిప్పా రపు గణేష్ కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీ రియం బర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. నెక్కొండ వికాస్ ఒకేషనల్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో మార్పులు తీసుకొస్తామని అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై ప్రేమ చూపిస్తుందన్నారు గత సంవత్సర బడ్జెట్‌లో కేవలం 7% నిధులే కేటాయించిందని ఈ బడ్జెట్‌లో 15% నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ శాఖ కన్వీనర్ మేడం కిరణ్ కో కన్వీనర్ దాసరి గణేష్ గవర్నమెంట్ కాలేజ్ ప్రెసిడెంట్ అన్నబోయిన రాకేష్ సొల్లేటి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



హన్మకొండలో..




నర్సంపేటలో..



నెక్కొండలో..

# గ్రూప్ 1 రీవాల్యుయేషన్‌కు అవకాశం కల్పించాలి



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాలలో రీకౌంటింగ్‌తో పాటు రీవాల్యుయేషన్‌కి కూడా అవకాశం కల్పించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. గ్రూప్ వన్ మెయిన్స్ రాసిన అభ్యర్థులకు వచ్చిన మార్కుల పరంగా సంతృప్తికరంగా లేరు అభ్యర్థుల అంచనాల మేరకు మార్కులు రాలేదనే అసంతృప్తి వ్యక్తం అవుతుంది అలాగే అండర్ వేల్యూషన్ జరిగిందని తెలుగు మీడియంలో పరీక్ష రాసినటువంటి వారికి కూడా మార్కులు తక్కువగా వచ్చాయని తెలంగాణ ఉద్యమ చరిత్ర లాంటి పేపర్‌లో కూడా మార్కులు తక్కువగా వచ్చాయని పోటీదారుల నుండి ఆరోపణలు వస్తున్నాయి కాబట్టి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రీకౌంటింగ్ తో పాటు రీవాల్యుయేషన్ కి కూడా అవకాశం కల్పించాలని ఆ విధంగా ముఖ్యమంత్రి చైర్మన్ చర్యలు తీసుకొని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినారు.

# అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 35వ డివిజన్ ఏసీ రెడ్డి నగర్ పరిధిలో విగ్రహ కమిటీ అధ్యక్షులు రేణుకుంట్ల శివ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం సమక్షంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భూమి పూజ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయమన్నారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానముందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల అభ్యున్నతికి బంగారు బాటలని తెలిపారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ కృషి ఎంతో ఉందన్నారు.



# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన సాధనపల్లి హర్ష తేజ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు సాధనపల్లి జయసుధ - ధర్మేందర్ మరియు సోదరి సాధనపల్లి చైత్ర గీతిక సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం, ములుగు రోడ్డులో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలి





**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఉద్యోగాలలో మాదిగలకు సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేయబోతున్నారని, మాలల పక్షపాతిగా మారిన రేవంత్ రెడ్డికీ వ్యతిరేకంగా మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని ఆల్ ఇండియా యూనివర్సిటీ ఎంప్లాయిస్ కాన్ఫిడరేషన్ జాతీయ ఉపధ్యక్షులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మీద మాట ఇచ్చి నిలబెట్టుకోలేని సీఎంగా రేవంత్ రెడ్డి చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడని అన్నారు. ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధతకల్పించకే ఉద్యోగ ఫలితాలు విడుదల చెయ్యాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న దీక్ష కు ఆయన మద్దతు తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షత వహించగా పుల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అదే రోజు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని మరియు ఇదివరకు ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్‌లలో ఎస్సీల వర్గీకరణ అమలు అయ్యేలాగున అవసరమైతే ప్రత్యేకమైన ఆర్డినెన్స్ తీసుకువచ్చి మాదిలకు న్యాయం చేస్తామని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాట మార్చారన్నారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేసిన 30 ఏళ్ల పోరాటం ఉద్యోగాల కోసం అని అలాంటి ఉద్యోగాలలో వర్గీకరణ అమలు చేయకుండా మళ్లీ ఎన్నడో ఇచ్చే ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేసిన ఫలితం ఉండదని మళ్లీ మాదిగలు ఉద్యోగ నోటిఫికేషన్ వచ్చే సంవత్సరం వరకు నష్టపోతారని దీనికి రేవంత్ రెడ్డి కారణమని ఇంత అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకిగా చరిత్రను నిలిచిపోతాడని హెచ్చరించారు.

### మాదిగ జాతి ద్రోహి రేవంత్ రెడ్డి..

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం లేకుండా ఉద్యోగ ఫలితాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీలోని దూరవిద్య కేంద్రం వద్ద రిలే నిరవధిక దీక్ష కొనసాగుతుంది. కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు కుమ్మరి శ్రీనాథ్ అధ్యక్షతన మాదిగ విద్యార్థులు చేపట్టారు. మామిడాల లింగయ్య మరియు మంతిని శంకర్‌లు నల్ల కండువలు వేసి దీక్ష ప్రారంభించడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను దూరం చేస్తుంది రేవంత్ రెడ్డి సర్కార్ అన్నారు.

# యువత సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

వరంగల్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్‌లో నెహ్రూ యువకేంద్ర వారు నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సావ్ 2025 కార్యక్ర మానికి సత్యం కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సంస్థ ఛైర్మన్ గంట రవికుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువత లో సృజనాత్మకతను ప్రోత్సహించడం, భారతీ య సంస్కృతి, కళలు, సంప్రదాయాలను ప్రదర్శించడానికి వేదిక కల్పించడం, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, దేశభక్తిని, సామాజిక బాధ్యతను పెంపొందించడం, యువత ప్రతిభను ప్రోత్సహించడం క్రీడలు, సాంస్కృతిక కళలు, సామాజిక సేవ, నాయ కత్వం వంటి విభాగాల్లో వారి నైపుణ్యాలను పెంచడం. భారతీయ సంస్కృతిని



కాపా డటం - స్థానిక కళలు, సంప్రదాయ కళారూపాలను ప్రదర్శించడం.యువ నాయకత్వాన్ని పెంపొందించడం, యువత సామాజిక బాధ్యతను అర్థం చేసుకుని నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునేలా ప్రేరేపించడం. టెక్నాలజీ, వ్యవసాయం, మేనేజ్మెంట్ రంగాల్లో యువత ఆలోచనలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

## నెలాఖరు వరకు పనులు పూర్తి చేయాలి: కలెక్టర్



**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న పనులపైన పంచాయతీ రాజ్, డిఆర్డిఓ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖలో ఎంఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న పనులు సీసీ రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ మరియు పాఠశాల లో మరుగుదొడ్లు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సిసి రోడ్ పనులు గుర్తించివి త్వరగా ప్రారంభించి వేగంగా పూర్తి చెయ్యాలని తెలిపారు. ఇది వరకు పూర్తనా పనులకు ఎఫ్ టి ఓ జెనరేట్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చెయ్యాలని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే డిఆర్డిఓ అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. అంగన్వాడీ మరియు పాఠశాల లో చేపడుతున్న మరుగుదొడ్లు నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలి. పనుల్లో వెనుకబడిన మండలంలో వేగవంతం చేయాలని పంచాయతీలకు డిఈ లకు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ప్రాధాన్యత ప్రకారం అన్ని పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం



**శాయంపేట, తెలంగాణముచ్చట్లు :** పంటలు పండిస్తున్న రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పలుమార్లు సంబంధిత అధికారులతో మాట్లాడి నీటిమట్టం పెంచాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా పంటలు వేకముందే క్రాఫ్ హాలిడే ప్రకటించిన రైతులు పట్టించుకోకుండా పంటలు సాగు చేశారని, పంటలు వేసుకున్న రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. రాజకీయ స్వలాభం కోసం రైతులను ఇబ్బంది పెట్టాలని ఆలోచన కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదన్నారు. రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ధి కోసం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రైతులతో ధర్నా చేపట్టడం హాస్యాస్పదమన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే రైతులకు సాగునీరు అందడం లేదని, మాజీ ఎమ్మెల్యే చలివాగు ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయించి ఐదేళ్లు చేపల వ్యాపారం చేశారే తప్ప 10 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులను పక్కన పెట్టారని విమర్శించారు. నాడు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టు పనులను చేపట్టడం వల్లనే పంటలు పండించుకుంటున్న రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. గత ప్రభుత్వంలో చలివాగు ప్రాజెక్టులో 15 అడుగుల వరకు నీటిమట్టం పెంచి రైతులకు సాగునీరు అందించాలని ధర్నా చేపడితే అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయలేదా అని ప్రశ్నించారు. చలివాగు ప్రాజెక్టు అభివృద్ధి పనులు చేపట్టడం వల్లనే ఎగువ, దిగువన ఉన్న పంట పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. రైతుల పండించుకుంటున్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి వలి హైదర్, చిందం రవి, మారుపెల్లి కట్టయ్య,మారపల్లి రాజేందర్ గజ్జి ఐలయ్య దుబాసి కృష్ణమూర్తి, దుంపల తిరుపతిరెడ్డి, రేనుకుంట్ల సదయ్య, రాజి రెడ్డి, గోపాల్ రెడ్డి, మార్కండేయ పాల్గొన్నారు.

## యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకించాలి: పీడీఎస్‌యూ



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు:** ఉమ్మడి వరంగల్ జిల్లా పీడీఎస్‌యూ కార్యవర్గం ఆధ్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ యుజిసి నూతన ముసాయిదాలు యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తికి పెనుముప్పుల మారిందని ఈ ముసాయిదాలను వెనక్కి తీసుకోవాలని, ఎన్ఈపి 2020లో భాగమైన డిటెన్షన్ విధానాలు బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేసే విధంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు శ్రామికులను తయారు చేయాలనే కుట్రలో భాగంగానే డిటెన్షన్ విధానాలను తీసుకు వచ్చిందని, రానున్న అసెంబ్లీ సమావేశంలో ఎన్ఈపి 2020ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని తీర్మానం చేయాలని అన్నారు, ఈ అంశాలపై 15న కాకతీయ యూనివర్సిటీ జాఫర్ నిజాంహాల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వక్తలుగా టిపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, జాతీయ నాయకులు పి. మహేష్ రాష్ట అధ్యక్షాకార్యదర్శులు శ్రీకాంత్ పొడపాంగి నాగరాజు పిడిఎస్యూ పూర్వ జిల్లా అధ్యక్షులు, రాచర్ల బాలరాజు పాల్గొంటున్నారని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని విద్యార్థి సంఘాలు పాల్గొని యూజీసీ నూతన ముసాయిదాలు, డిటెన్షన్ విధానాలపై వాళ్ళ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కోశాధికారి పవన్,సభ్యులు రాజేష్, అనిల్, గణేష్ పిడిఎస్యూ విద్యార్థులు రతీష్,వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టాన్ని ఉపయోగించుకోవాలి



**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా స్థాయిలో అవగాహన చైతన్య వారోత్సవాలు జిల్లా సమాచార కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు 12 మార్చి న నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో మరియు మదర్స్ ల్యాండ్ స్కూల్లలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు, కాంతారావు, రమేష్‌ల అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు 2019 వినియోగదా రుల రక్షణ చట్టం బ్రహ్మాస్త్రంలాగా ఉపయోగపడుతున్నదనీ అన్నారు. డబ్బులు చెల్లించి వస్తువు గాని సేవలు గాని పొందిన తర్వాత అసౌకర్యాలు గాని మోసాలు గాని నకిలీలు గాని కల్తీలుగాని ఉన్నట్లు గుర్తించిన తర్వాత కొన్న బిల్లు ఉంటే జిల్లా వినియోగదారుల కోర్టులో వినియోగదారులు ఐదు లక్షల లోపు వరకు వస్తువులు లేదా సేవలపై ఒక్క పైసా ఖర్చు లేకుండా కేసు వేసి 90 నుండి 150 రోజులలో నష్టపరిహారం పొందవచ్చు అన్నారు. భారతదేశంలో ఏ వస్తువైనా ఎక్కడనైనా కొన్నప్పటికీ మనం ఉన్నచోటనే కన్యుమర్ కోర్టులో కేసు వేసుకునే అవకాశం మరియు ఆన్లైన్‌లోనే దరఖాస్తు చేసుకుని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులకు హాజరు అయ్యి పరిష్కారము పరిహారము పొందే అవకాశం ఉంది అన్నారు. వాట్సప్ నెంబరు 880000 1915 నెంబర్ ద్వారా కూడా మన దరఖాస్తును ఫిర్యాదు చేసినచో వెంటనే పరిష్కార మార్గం ఉంటుందన్నారు. జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగిని సారంగం మాట్లాడుతూ ఏ వస్తువు ఐనా కొన్నప్పుడు సేవలు గాని పొందేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు. కన్జ్యూమర్ కోర్టు వినియోగదారుల రక్షణ హక్కుల గురించి గానీ ఫిర్యాదులు చేయుటకు గాని టోల్ ఫ్రీ నెంబర్స్ 1800 42500333, 180011 4000,1915లకు గాని ఉచితంగా ఫోన్ చేసి సలహాలు గాని రక్షణ గాని ఫిర్యాదులు గాని చేసుకోవచ్చు అన్నారు స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో 1986 డిసెంబర్ 24నుండి మరియు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం 1962 మార్చి 15 నుండి వినియోగదారుల హక్కుల చట్టం అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలను ప్రపంచ దేశాలు మరియు భారతదేశ ప్రజలందరూ ఉపయోగించుకొని రక్షణ పొందాలి అన్నారు.

## పంట తూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీ చెల్లించాలి



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** రైతులు కష్టపడి పంట పండించి అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకొస్తే అనేక రకాలుగా చార్జీలు వసూలు చేస్తున్నారని, రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలంటే బస్తాలు తూకం వేసే దడువాయి చార్జీలను మార్కెట్ కమిటీలు భరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జెడిఎంని వరంగల్ కార్యాలయంలో కలిసి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తూకం ఒక రైతుకే అవసరం కాదు పంటను కొనుగోలు చేసే వారికి కూడా అవసరమే కానీ రైతునుండే చార్జీలు వసూలు చేయడం రైతులపైనే భారం పడుతుంది రైతులపై భారం తగ్గించాలంటే పంటను కొనుగోలు చేసేవారు కూడా సగం రూపాయలను మార్కెట్ అధికారులు ఇప్పించాలి లేదంటే మార్కెట్ కమిటీలే దాడువాయిలకు చెల్లించాలని అన్నారు. మార్కెట్కు రైతులు అమ్మిన పంటపై ఆదాయం సంవత్సరానికి కోట్ల రూపాయలలో వస్తుంది ఇంత పెద్ద మొత్తంలో మార్కెట్లకు ఆదాయం రైతుల అమ్మిన పంటపై వచ్చినప్పుడు దడువాయులకు రైతుల వద్ద నుండి మినహాయించి మార్కెట్ కమిటీ నుంచే ఇప్పించి రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, రవీందర్, కమిటీ సభ్యులు మొకిడే పీరయ్య, రాజు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలి

**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** కులమత బేధం లేకుండా మండల కేంద్రంలో అంబెద్కర్ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని ఆత్మకూరు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఆనుకొని ఏర్పాటు చేయనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు మండలంలోని అన్ని వర్గల ప్రజలు కృషి చేయాలని కోరారు. బుదవారం పలు అంశాలపై తీర్మానం చేసి ఆత్మకూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి మాట్లాడారు ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దళితులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**ఆత్మకూరు, తెలంగాణ ముచ్చట్లు :** అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 వ రోజు రిలే దీక్ష నిరసన కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ పాల్గొని మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీలకు ఏ,బి,సి వర్గీకరణ చేస్తానని అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాదిగల కృషి ఎంతగానో ఉందన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్గీకరణ అమలు పరచి చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట నెరవేర్చే దాకా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ,జిల్లా నాయకులు మంద రవి మాదిగ,నాగెల్లి రాజు మాదిగ,తనుగుల ఆనందం మాదిగ,నత్తి రవీందర్ మాదిగ పాల్గొన్నారు.

## టీజేఎస్ మండల అధ్యక్షుడి నియామకం



**భద్రాద్రి ప్రతినిధి,తెలంగాణముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జన సమితి పార్టీ మండల అధ్యక్షుడిగా ఏడుల్ల బయ్యారం గ్రామానికి చెందిన బత్తుల వెంకటేశ్వర రెడ్డిని నియమించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు బి. దేవదానం నియమక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తానని తెలియజేశారు, మండలంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం కోసం కృషి చేస్తామన్నారు.

## సుధాకర్‌కు ఐజేయూ నాయకుల పరామర్శ

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** మన దునియా దినపత్రిక ఎడిటర్ ఆకుల సుధాకర్‌ను టియూడబ్ల్యూజే ఐజెయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధుగౌడ్, జిల్లా నాయకులు పెరుమాండ్ల మధు, బాదావత్ బాలాజీలు పరామర్శించారు. ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుధాకర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. నల్లబెల్లి ఎస్సై వేధింపుల వల్ల పురుగుల మందు తాగి సుధాకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం బాధకరమన్నారు. అనంతరము నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి నల్లబెల్లి ఎస్ఐపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని,జర్నలిస్టుల పట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కోరారు.



# దయచేసి సినిమా అవార్డుల విషయాన్ని వివాదం చేయొద్దు



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
తెలుగు సినీ పరిశ్రమను ఎంకరేజ్ చేయ డానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ తాజాగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు ప్రెస్మీట్ నిర్వహించారు. ఏప్రిల్ నెలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని దిల్ రాజు చెప్పారు. 'గద్దర్ అవార్డులకు సంబంధించిన విధి విధానాలు ఖరారయ్యాయి. పైడి జయరాజ్, కాంతారావు పేరుతో గౌరవ పురస్కారాలు అందించనున్నాం. తెలుగుతోపాటు ఉర్దూ సినిమాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ సినిమాకు బెస్ట్ ఫిల్మ్ అవార్డు ఇవ్వనున్నాం. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వర కూ విడుదలైన చిత్రాల్లో ప్రతి ఏడాది ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి అవార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. 2024కు సంబంధించి కొన్ని మార్పులు చేర్పులతో పాత రోజుల్లోని అవార్డుల ప్రక్రియనే కొనసాగించనున్నాం. ఏప్రిల్‌లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సింహా అవార్డుల కోసం దరఖాస్తుదారులు ఎఫ్‌డీసీకి కొంత డబ్బు పంపించినట్లు తెలిసింది. ఆ డబ్బును వారికి ఇప్పుడు తిరిగి ఇచ్చేస్తాం. సినిమా అవార్డుల విషయాన్ని వివాదం చేయొద్దు. దీనిని ప్రతి ఒక్కరూ పాజిటివ్‌గా అనుకుని విజయవంతం చే యాలి. అప్పుడే ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని మనం ఘనంగా నిర్వహించుకోగలం" అని ఆయన కోరారు



## సౌందర్య భర్త ఏమన్నారంటే

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
దివంగత నటి సౌందర్య, మోహన్ బాబు మధ్య ఆస్తి తగాదాలు వచ్చాయని, సౌందర్య ప్రమాదంలో చనిపోలేదని, ప్లాన్ చేసి చంపేశారంటూ ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి బహిరంగ లేఖ రాసి నిరసనకు దిగిన సంగతి తెలిసిందే. కొద్ది రోజులుగా ఆ వార్త నెట్టింట వైరల్ అవుతున్న నేపథ్యంలో సౌందర్య భర్త రఘు స్పందించాడు. మోహన్ బాబుతో తమకెలాంటి ఆస్తిగొడవలు లేవని లేఖలో పేర్కొన్నారు. 'హైదరాబాద్‌లోని సౌందర్య ఆస్తికి సంబంధించి కొన్ని రోజులుగా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఆమె ఆస్తిని నటుడు మోహన్‌బాబు ఆక్రమించుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నా. ఆయనతో సౌందర్య ఎలాంటి లావాదేవీలు జరపలేదు. వారి కుటుంబంతో మాకు 25 ఏళ్లుగా మంచి అనుబంధం ఉంది. నేను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తా. మేమంతా ఒకే కుటుంబంగా ఉంటాం. మాకెలాంటి ఆస్తి గొడవలు లేవు. లావాదేవీలు అంతకన్నా లేవు" అని అన్నారు.

# దర్శకులందు సందీప్ రెడ్డి వంగా వేరయా..!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
దేశంలో ఏ సినిమా ఇండస్ట్రీ అయినా హీరో చుట్టూనే తిరుగుతుంది. ఏ మేకర్ అయినా బాబు.. బాబు అంటే హీరోల భజన చేయాల్సిందే. ఏ మాటకు ఆ మాటే.. హీరో ఎవరనే దానిపైనే సినిమా నడిచేది.. మార్కెట్ జరిగేది, జనాలు థియేటర్‌కి వచ్చేది. వన్స్ సినిమా ఫైనల్ అయింది అంటే హీరో చెప్పినట్లే జరగాలి. 'ఫలానా టైమ్‌లో షూటింగ్ పెట్టుకోండి' హీరోయిన్ ఫలానా అమ్మాయి ఉండాలి' అంటే మేకర్స్ చచ్చినట్లు ఓకే అనాల్సిందే. ప్రస్తుత సినారియో ఇది. ఉదాహరణకు ఓ సినిమాలో ప్రభాస్ హీరో అయితే ఆయన చెప్పిందే రూల్. ప్రభాస్ షూటింగ్‌కి వస్తే వచ్చినట్టు, లేదంటే ఆ రోజు 'పేకప్'. దానికి సిద్ధమైతేనే సినిమా. 'బాహుబలి' తరవాత ప్రభాస్ రేంజ్ ఇంటర్‌నేషనల్ స్థాయికి చేరిపోయింది. ప్రస్తుతం ఆయన కూడా వరుసగా సినిమాలు చేస్తూ వెళ్తున్నారు. ఏ సినిమాకి ఎప్పుడు డేట్లు ఇస్తారో ఎవరికీ తెలీదు. ఇప్పుడు 'ఫౌజీ', 'రాజాసాబ్' సినిమాల షూటింగులు ఇలానే జరుగుతున్నాయి. అయితే సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' విషయంలో మాత్రం ప్రభాస్ పప్పులు ఉడకడం లేదని టాక్. కారణం దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. అతను ముక్కుసూటి మనిషి. ఎదుటి వ్యక్తి ఎవరైనా చెప్పాలనుకున్నటి చెప్తాడు. మాట్లాడాలనిపించింది మాట్లాడతాడు. అతనికంటూ ఓ స్పెషాలిటీ ఉంది. సినిమాని ఎంత ప్రేమిస్తాడో తెలిసిందే. సినిమా తరవాతే ఎవరైనా. తన మాటల్లో, చేతల్లో అదే స్పష్టమవుతూ ఉంటుంది. అందుకే తన నుంచి అర్జున్ రెడ్డి యానిమల్ లాంటి సినిమాలు వచ్చాయి. 'స్పిరిట్' విషయంలోనూ తనకు ఓ స్పష్టత ఉంది. ప్రభాస్‌తో ఎలాంటి సినిమా తీయాలి? అనే విషయంలో గట్టిగా ఫిక్సయి ఉన్నాడు. ప్రభాస్ షరతులు పెట్టడం కాదు, ప్రభాస్‌కే షరతులు పెడుతున్నాడు సందీప్‌రెడ్డి వంగా. తన సినిమా మొదలైనప్పటి నుంచీ, పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదన్నది అతని కండీషన్. ఎందుకంటే 'స్పిరిట్' లుక్ వేరు. ఆ లుక్‌తో బయట ఎక్కువగా కనిపించకూడదన్నది సందీప్ ఉద్దేశం. అంతేకాదు.. కాల్షీట్లు బంచ్‌గా ఇవ్వాలి. వారానికి ఒకరోజో, రెండు రోజులో ఇస్తే సరిపోదు, కుదరదు. లేట్ అయినా బల్క్ కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి పడి షాట్లు తీయకూ డదు. డూప్ అనే ప్రస్తావనే లేదు. ఇవన్నీ సందీప్ కండీషన్లు. వీటన్నింటికి ప్రభాస్ ఒప్పుకున్నాడు. గత రెండు చిత్రాల నుంచి ప్రభాస్ కాస్త రిలాక్స్ మోడ్‌లో ఉన్నాడు. 'రాజాసాబ్' విషయంలో ఇదే కనిపించింది. ప్రభాస్ మధ్యమధ్యలోఓ ఫారిన్ ట్రిప్పులు వేశాడు. దాంతో సినిమాలు ఆలస్యం అవుతున్నాయి. ఈ పద్ధతికి చెక్ పెట్టడానికే సందీప్ ఈ నిర్ణయం తీసుకొన్నాడని టాక్. సందీప్ పట్టుదల ఏమిటో ప్రభాస్‌కు తెలుసట. అందుకే సరెండర్ అయి అన్నింటికీ సరేన్నాడట. తనకు సరెండర్ అయిపోతే ఎలాంటి సినిమా ఇస్తాడో కూడా ప్రభాస్‌కు తెలుసు. అందుకే ప్రభాస్ కూడా సై అన్నాడు. హీరోని తన ఆధీనంలోకి తీసుకున్న అతి తక్కువ మంది దర్శకుల్లో సందీప్ ఒకరు. అతని గట్స్‌ను అభినందించాల్సిందే.




## అయోధ్యలో మరోసారి భూమి కొన్న అమితాబ్ బచ్చన్..?



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
బాలీవుడ్ దిగ్గజ నటుడు అమితాబ్ బచ్చన్ మరోసారి అయోధ్యలో భూమి కొనుగోలు చేశాడు. దీనికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. గతేడాది రామ మందిర నిర్మాణంతో అయోధ్యలో రియల్ ఎస్టేట్ బూమ్ ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ రూ.14.5 కోట్లు పెట్టి అయోధ్యలో ఓ ప్లాట్‌ను 2024లో కొనుగోలు చేశాడు. ఇదిలావుంటే.. తాజాగా అమి తాబ్ అయోధ్యలో మరోసారి భూమిని కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. అమితాబ్ బచ్చన్‌కి చెందిన హరివంశ్ రాయ్ బచ్చన్ మెమోరియల్ ట్రస్ట్ ఈ భూమిని కొనుగోలు చేసింది. ఈ భూమి రామ మందిరం నుంచి దాదాపు 10 కిలోమీటర్ల దూరం లో ఉన్నట్లు సమాచారం. కొత్తగా కొన్న ల్యాండ్ దాదాపు 54,454 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నట్లు సమాచారం. దీని విలువ రూ.4.54 కోట్లు అని తెలుస్తుంది.

# సమంత ఏం చేసిందంటే..!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**
కమర్షియల్ సినిమాల్లో హీరోలకు జోడిగా ఇద్దరు ముద్దుగుమ్మలు కనిపిస్తే ఫ్యాన్స్ చేసే హంగామా నెక్ట్స్ లెవల్. కానీ లేడీ ఓరియెంటెండ్ మూవీల్లో గెస్ట్ అపీరియన్స్‌కు స్కోప్ తక్కువగా ఉంటుంది. అందులోను హీరోయిన్లకు అస్సలు ఛాన్స్ ఉండదు. కానీ ఓ హీరోయిన్ సినిమాకి మరో స్టార్ హీరోయిన్ అతిథిగా మారడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. పైగా ఆ ఇద్దరు ముద్దుగుమ్మలు అంతకు ముందు ఓ సినిమాలు సందడి చేయగా... చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ కనిపించడం ఆసక్తికరంగా మారింది. టిల్లు స్వ్కేర్‌సినిమాతో ట్రెండ్ సెట్ చేసిన అనుపమ పరమేశ్వరన్ పరదా అనే లేడి ఓరియేంటెడ్ మూవీ చేస్తోంది. ఇప్పటికే రిలీజైన టీజర్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. రస్టింగ్‌గా, థ్రిల్లింగ్ ఎలిమెంట్లతో, ఇంటెన్సిటీతో మెప్పించింది. మిస్టరీ అడ్వెంచర్‌గా వస్తున్న ఈ మూవీకి మరింత హైప్ ఇచ్చే వార్త ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. స్టార్ హీరోయిన్ సమంత స్పెషల్ రోల్‌లో నటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సినిమాకే హైలెట్‌గా నిలిచే రోల్ అంటూ ప్రచారం జరుగుతోంది. క్లైమాక్స్ లో వచ్చే సీన్.... నెవర్ బిఫోర్ అనేలా ప్లాన్ చేస్తున్నాడట డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల. మాములుగా ఒక సినిమాలో ఒక హీరోయిన్ ఉంటేనే... రచ్చ మాములుగా ఉండదు. అలాంటి ఓ లేడీ ఓరియంటెడ్‌లో మరో బ్యూటీ స్క్రీన్ షేర్ చేసుకోవడం హాట్ టాపిక్‌గా పరదాలో సామ్ నటిస్తుందన్న వార్తలపై మేకర్స్ అధికారికంగా ప్రకటించనప్పటికి జస్ట్ గాసిప్‌తోనే సినిమాకు కావాల్సినంత బజ్ వచ్చేసింది. పైగా అనుపమ , సమంత ఇంతకు మూవీ అఆ మూవీలో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. అప్పట్లో కామియో రోల్‌లో అనుపమ నటిస్తే... ఇప్పుడు పరదాలో సమంత సర్‌ప్రైజింగ్ రోల్‌లో కనిపించనుందట. దీంతో సినిమాపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ వార్త నిజమో అబద్ధమో తెలియదు కానీ వార్త మాత్రం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజంగా ఈ ఇద్దరు స్టార్ హీరోయిన్లు ఒక సినిమాలో కనిపిస్తే ఇక ఫ్యాన్స్‌కు పండగ. మరీ పరదా సినిమాకి ఏ రేంజ్ హైప్స్ ఉంటాయో చూడాలి.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in